**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

తేదీ : 26.10.2015
విజయవాడ

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము,
హైదరాబాదు.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. **– ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయము : అంగన్‌వాడీ ఉద్యోగులకు వేతనం పెంపుదలపై జి.వో.ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ...**

ఈ సంవత్సరం బడ్జెట్ సమావేశాల సందర్భంగా అసెంబ్లీలో మీరు అంగన్‌వాడీ ఉద్యోగుల వేతనాలు పెంచడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని ప్రకటించారు. ఆ హామీ అమలు కాకపోవడంతో అంగన్‌వాడీ ఉద్యోగులు ఆగష్టు 17న ఛలో విజయవాడ ప్రకటించిన నేపథ్యంలో ఆగష్టు 6వ తేదీన అంగన్‌వాడీ వర్కర్‌కు ప్రస్తుతం ఇస్తున్న రూ. 4,200 నుండి రూ. 7,100లు, హెల్పర్‌కు, రూ. 2,200లు నుండి రూ. 4,600లు అలాగే మినీ వర్కర్‌కు రూ. 2,950లు నుండి రూ. 4,600లు చొప్పున పెంచుతున్నట్లు మంత్రివర్గ ఉపసంఘం ప్రకటించింది. పెంచిన వేతనాలు సెప్టెంబర్ 1నుండి అమలు చేస్తామని నాడు హామీ ఇచ్చింది. కానీ రెండు మాసాల 20రోజులు గడిచినా నేటికీ జి.వో వెలువడలేదు. ఇది ఏరీతిగానూ సమర్థనీయం కాదు. సెంటరు నిర్వహణకు చెల్లించాల్సిన ఇంటి అద్దెలు 6,7 నెలలుగా ప్రభుత్వం ఇవ్వలేదు. అలాగే రెగ్యులర్ వేతనాలు కూడా గడిచిన నాలుగు మాసాలుగా చెల్లించలేదు. ఇంటి అద్దెలు, పోపుసామాను, కట్టెల బిల్లులు, వర్కర్లే అప్పులు వడ్డీలకు తెచ్చి నడిపి తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడ్డారు.

ఈ పరిస్థితుల్లో అంగన్‌వాడీ ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతున్నది. **కనుక ఇప్పటికైనా జి.వో విడుదల చేయాలని, పెంచిన వేతనాలు, వాటితోపాటు బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాను.**

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి